విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, సెప్టెంబరు 2024

డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జయ సూర్య

విశాలాంధ్ర. నందికొట్కూరు మండల పరిధి లోని అల్లూరు గ్రామం లో చేపడుతున్న డ్రైనేజీ కాలువ పనులను శనివారం ఎమ్మెల్యే జయసూర్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలుగుతుండడంతో డ్రైనేజీ కాలువ పనులు త్వరతిత్వరగా నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని అధికారులకు సూచించామన్నారు. పంచాయతీరాజ్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగ లక్ష్మయ్య, సున్నంపల్లి శ్రీను, పెద్దరాజు, చిన్న రాజు, అధికారులు పాల్గొన్నారు.

అస్తమించిన ఎర్ర సూరీడు ఏచూరి

విశాలాంధ్ర, డోన్ రూరల్: అలుపెరగని బాటసారి ఏచూరి అస్తమించటం ఆయన అభిమానులకు తీరని లోటని డోన్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు భానుసింగ్ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్‌లో సీతారం ఏచూరికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాను సింగ్ మాట్లాడుతూ వామపక్షనేత, సీపీఎం జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి దశాబ్దాలుగా పార్టీలో, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని,కేవలం కమ్యూనిస్ట్‌గా మాత్రమే కాకుండా ఆర్థిక వేత్తగా, సామాజిక కార్యకర్తగా, కాలమిస్ట్‌గా ఆయన ఎంతో గుర్తింపు పొందారని తెలిపారు. దాదాపు సీపీఎంతో 50ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని కొనసాగించిన ఎర్ర సూరీడు అస్తమించడం ఎంతో బాధాకరమని అన్నారు. గోపాల్, గాలయ్య, సుబ్బ రాయుడు, వాసుదేవరెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ బోల్తా వ్యక్తి మృతి

విశాలాంధ్ర,రుద్రవరం : మండలంలోని పెద్ద కంబలూరు గ్రామానికి సమీపంలో మోటార్ సైకిల్ బోల్తా పడిన సంఘటనలో చిన్నయ్య(40) మృతి చెందాడు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాలు పెద్దకంబలూరు గ్రామానికి చెందిన చిన్నయ్య అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై పెద్ద కంబలూరు మెట్ట నుంచి గ్రామానికి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో మోటార్ సైకిల్ అదుపుతప్పింది. ప్రమాదంలో అక్కడికక్కడే చిన్నయ్య మృతి చెందాడు.మృతునికి భార్య మేరీ ముగ్గురు కుమార్తెలు కుమారుడు ఉన్నారన్నారు.

ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఇంజేడు గ్రామంలో వెలసిన గుర్రప్ప స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శనివారం ఉదయం పొట్టేళ్ల గురప్ప ఆలయంలో పూజ చేసేందుకు వెళ్ళగా హుండి పగల గొట్టి, వస్తువులు చెల్లాచెదురుగా కనిపించాయి. రెండేళ్ల క్రితం హుండి లెక్కింపు చేసి ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేశామని హుండీలోని నగదు, వెండి వస్తువులు రూ. 50 వేల మేరకు విలువ చేస్తాయని గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య, గురుశంకర్, సుబ్రహ్మణ్యం, నరసింహుడు తెలిపారు.

ఆందోళన వద్దు

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, కలెక్టర్ రాజకుమారి గనియా అతిసార ప్రబలిన ప్రాంతాలలో పర్యటన

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : అతిసార పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని మీకందరికీ మేము అండగా ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, కలెక్టర్ రాజకుమారి గనియా అన్నారు. అతిసార వ్యాధి ప్రబలిన అభ్యుదయ కాలనీ, సద్దాం కాలనీ తదితర వీధులలో శనివారం పర్యటించారు. బాధిత కుటుంబాలు కాలనీవాసులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైమరీ అర్బన్ హెల్త్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న అతిసార బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మీకేమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ సందర్భంగా వార్డులో అతిసార బాధితులు, గర్భిణీ స్త్రీలను కలిసి ఒకే చోట ఉంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గర్భిణీ స్త్రీలను ఇతర వార్డుకు తరలించాలని ఆదేశించడంతో వైద్య సిబ్బంది వారిని తరలించారు. ఒకే బెడ్ పై ఇద్దరూ ముగ్గురిని ఉంచడం పట్ల వారు వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాస్తవాలనే ప్రచురించాలి : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీడియాతో మాట్లాడుతూ అతిసారతో ముగ్గురు మరణించారని, వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయని కొన్ని మీడియాలలో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యే విధంగా కథనాలు ప్రచురించడం జరిగిందన్నారు. వాస్తవాలను రాయాలని ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మీడియా పనిచేయాలన్నారు. ఉన్నది ఉన్నట్లుగా రాయాలన్నారు. శనివారం నాటికి 11 మంది అతిసారతో బాధపడుతున్నారని.. మృతి చెందిన ముగ్గురు అతిసారతో మరణించలేదని వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో వారు మృతి చెందడం జరిగిందన్నారు. అన్ని వీధులలో శానిటరీ బ్లీచింగ్ చేయడం జరిగిందన్నారు. అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరిన్ని బెడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి కరపత్రాల ద్వారా, ఆటోలో మైకుల ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.. పట్టణంలో రెండు రోజుల పాటు చికెన్ షాపులు బంద్ చేపించామన్నారు. అలాగే పట్టణంలో 200 శాంపిల్స్ తీసుకున్నామని చెప్పారు.

కబ్జారాయుడు పురుషోత్తమరావుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర-నంద్యాల : నందికొట్కూరు తాలూకా పాములపాడు మండలం బానకచర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 465/డిలో 30 సంవత్స రాలుగా 120 కుటుంబాలు దళితులు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని జీవనము కొనసాగిస్తుంటే హైదరాబాదులో నివాసముంటున్న పురుషోత్తంరావు అవినీతి రెవిన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని తన భార్య సత్యవతి పేరుమీద ఆన్‌లైన్ చేపించుకోవడం దుర్మార్గమని, అతడిపై పోలీసు అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లా డుతూ సంపన్నుడైన పురుషోత్తంరావు ఆ గ్రామం లోని కొందరు దళారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూమిని దోచుకోవాలని కుట్రతో రెవిన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి తన భార్య సత్యవతి పేరిట ఆన్లైన్ చేపిం చుకోవడమే కాకుండా నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిరుపేదలను ఆ భూమిలో నుండి తొలగించాలని పోలీసు అధికారు లకు అర్జీలు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ భూమిలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకున్న 120 నిరుపేద కుటుం బాలకు ఇంటి పట్టాలిచ్చి, గృహ నిర్మాణం, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

గాడిచర్ల హరి సర్వోత్తమరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పాత బస్టాండ్ గ్రంథాలయం శాఖలో శనివారం గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి విశ్రాంత గ్రంధాలయ అధికారి పల్లె నరసింహ రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా పల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ పత్రికా రచయితగా, సంపాదకుడిగా, పుస్తక రచయితగా గాడిచర్ల చేసిన సేవలు కృషి బృహత్తరమైనవి అన్నారు. తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, మరాఠీ మొదలైన భాషల్లో ప్రావీణ్యం ఉందన్నారు. ఎం.ఏ చదివే రోజుల్లోనే మొదలైన ఆయన సాహితీ వ్యాసంగం, జీవితాంతం కొనసాగిందన్నారు. 1908లో తిరునెల్వేలిలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించినపుడు క్రూరమైన విదేశీ పులి అనే పేరుతో ఆయన రాసిన సంపాదకీయంపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు మూడేళ్ళ ఖైదు విధించిందని గుర్తు చేశారు. అలాగే గ్రంధాలయ ఉద్యోగి పల్లె నరసింహారెడ్డి సహకారంతో వెలుగోడులో గాడిచర్ల హరి సర్వోత్తమరావు విగ్రహం ఏర్పాటుకు రూ.50 వేల సహాయం అందించానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ లింగన్న, రిటైర్డు హెడ్ మాస్టర్ నారాయణ స్వామి, మిలటరీ సహాదేవ రెడ్డి, ఇయిల్ మిల్ శేఖర్, గ్రంథ పాటకుడు అగ్రికల్చర్ ఆఫీసర్ నరసింహా, మహేశ్వర రెడ్డి, బాలయ్య, సుబ్బా రెడ్డి, మిలటరీ రమేష్ రెడ్డి, నాగారున ట్రైలర్ అహమ్మద్, భాష, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-పాములపాడు :- ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు గాడిచర్ల.హరిసర్వోత్తమరావు జయంతి వేడుకలను పాములపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కలబండి.నాగరాజు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్.స్వాములు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సిపిఎం పార్టీ నాయకులు స్వామన్న, జనసేన నాయకులు జి.సాయి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.షేక్షావలి, కలబండి రఘు, ప్రిన్సిపల్ వి.ఎం.వెంకటేశ్వర్లు, రుద్రవరం టిడిపి నాయకులు ముద్రగడ. శ్రీనివాసరావు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాడిచర్ల హరిసవతారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, పాములపాడు గ్రామంలో 1883 సెప్టెంబర్ 14న జన్మించారని అన్నారు.ఆయన స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రచయితగా, గ్రంథాలయాల ఉద్యమకారుడిగా పనిచేసిన ఘనుడని వారన్నారు. సాక్షాత్తు ఆయనను కోసం అప్పటి ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలు కూడా పాములపాడుకు వచ్చేవారని అంతటి మహోన్నతుడిని వారన్నారు. ఆయన రాసిన శ్రీరామ చరిత్ర అనే పుస్తకాన్ని 11వ తరగతి ఉపవాచకంగా ప్రభుత్వం తీసుకున్నదని ఆయన రచించిన పౌరవిద్య అనే పుస్తకాన్ని మద్రాస్ ప్రభుత్వం ఒకటి నుండి ఆరో తరగతి వరకు పాఠ్యపుస్తకంగా నిర్ణయించిందన్నారు. ఆయన సూచనల మేరకు రాయలసీమ అనే పేరు పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, రాజు, రత్నభవ, రామ తులసి, రవీంద్ర, హేమలత, శివలింగం, అశోక రత్నం, లక్ష్మణ స్వామి, విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఆంధ్ర తిలక్ గాడిచర్ల

విశాలాంధ్ర -వెలుగోడు : ఆంధ్ర తిలక్ గా, సాహిత్య వేత్తగా, పత్రికా సంపాదికునిగా పేరుగాంచిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు సేవలు శ్లఘనీయమని లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డా.ఎం. ఎఫ్. ఇమ్మానియల్, సీనియర్ జర్నలిస్ట్, జాతీయ బి. సి. సంక్షేమ సంఘము రాష్ట్ర కార్య దర్శి ఎస్. రఘురాముడు యాదవ్ అన్నారు.

వరద బాధితులకు సీపీఐ నిత్యావసరాల సేకరణ

విశాలాంధ్ర , జూపాడు బంగ్లా : సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు జూపాడు బంగ్లా మండలంలో ఉన్న గ్రామాలలో నుంచి 10టిక్కుల బియ్యము, బెడ్ షర్ట్స్ సేకరించినట్లు సిపిఐ జిల్లా నాయకుడు ఎం.రమేష్ బాబు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించి నిధులు విడుదల చేయాలన్నారు.వరదల్లో వేలాదిమంది కార్మికులు,ప్రజలు ఉపాధి లేక నిరాశ్రయులయ్యారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధితులకు ప్రతి ఒక్కరూ మానవ దృక్పథంతో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ,సదాశివుడు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దయ్యగౌడ్, మధు, రైతు నాయకులు నాగిరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

విశాలాంధ్ర, బనగానపల్లె : ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేం దుకు తోడ్పాటును అందిస్తామని ఏపీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రవేట్ కార్యక్రమానికి బీసీ ఇందిర హాజరయ్యారు. బీసీ ఇందిర అక్కడికి చేరుకోగానే ప్రపంచా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్యతో పాటు ఆర్యవైశ్య సభ్యులు మహిళలు ఘన స్వాగతం పలుకారు. ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాల్ శెట్టి, వంకదారపు ప్రసాద్, కాసు జంగం శెట్టి, సుబ్రహ్మణ్యం, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్ర రెడ్డి, కోడి నాగేష్ బాబు, ఖాదర్, బత్తుల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

చెంచులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-పాములపాడు : వేంపేట గ్రామంలో చెంచు కాలనీ ప్రజలకు ఎంపీ బైరెడ్డి శబరి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకట స్వామి నిత్యావసర సరుకుల కిట్లను శనివారం పంపిణీ చేశారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ముంపునకు గురైన చెంచు కాలనీని సందర్శించారు. వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. పాఠశాలను తనిఖీ చేయగా చెంచు విద్యార్థులు పాఠశాలకు సరిగా రావడం లేదనిఅధికారులు ఎంపీ దృష్టికి తెచ్చారు. స్థానిక అంగన్వాడి సెంటర్, ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని చెంచువాడల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఏడు రకాల వస్తువులతో కూడిన కిట్లను చెంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ, కురువ రమేష్ ,రవీంద్రారెడ్డి,వేమారెడ్డి, రాజేష్ శివారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీకి కంప్యూటర్లు అందజేసిన మంత్రి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీకి ఎన్ఎండి ఫరూక్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. 20 రోజుల క్రితం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు కంప్యూటర్లు అందజేస్తానని హామీ ఇచ్చిన మంత్రి నేటితో ఆ మాటను సాకారం చేశారు. ఉర్దూ అకాడమీ ద్వారా ఆ కాలేజీకి ఐదు కంప్యూటర్లు అందించారు. ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. కాలేజీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. కంప్యూటర్లను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థినిలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మెగా గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం..

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్లో అన్సర్ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో మెగా గోల్డ్ అండ్ డైమండ్ జూవెలరీ ఎగ్జిబిషన్‌ను శనివారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో పాటు వైకాపా నాయకులు మలికిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్, హైదరాబాదు చెన్నై లాంటి మహానగరాలకు పరిమితమైన డైమాండ్, వజ్ర ఆభరణాలను పరిచయం చేసింది అన్సర్ జ్యువెలర్స్ వారే అని కొనియాడారు. అన్సర్ జ్యువెలర్స్ యజమానులు అమీర్, అన్వర్‌లు మాట్లాడుతూ మెగా గోల్డ్ అండ్ డైమండ్ జూవెలరీ ఎగ్జిబిషన్ లో మహిళల ఉంగరాలు ప్రారంభ ధర 5 వేల రూపాయలు, చెవి కమ్మలు 8500 నుండి ప్రారంభ ధర ఉన్నాయని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో పలు రకాల రింగులు, వివిధ రకాల ఆభరణాలు ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంపి బైరెడ్డి శబరితో సమావేశమైన ఇరిగెల సోదరులు



విశాలాంధ్ర - నంద్యాల .. ఆళ్లగడ్డ జనసేన ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డిలు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో శనివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆళ్లగడ్డ ప్రస్తుత రాజకీయాలు, ఉమ్మడి ప్రభుత్వం చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పనులు, త్వరలో జరగనున్న నామినేటెడ్ పోస్టుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎంపీ ల్యాండ్స్ మంజూరుపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఇరిగెల జయేంద్రారెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డిలు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేయడం తగదు...

- సీపీఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్

విశాలాంధ్ర, ఆత్మకూరు రూరల్ : పాములపాడు మండల పరిధిలోని బానుక చెర్ల గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 465/డి విస్తీర్ణం 4.96 ఎకరముల భూమిలో 120 కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని అలాంటి భూమిని ఆక్రమించు కోవడానికి ప్రయత్నం చేయడం తగదని సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ అన్నారు. శనివారం ఆత్మకూరు సిపిఐ కార్యాలయంలో తాలూకా కార్యదర్శి ప్రతాప్, పాములపాడు మండల కార్యదర్శి యోసేపు మాట్లాడారు. ఇంటి స్థలాల పట్టాల కోసం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యా దులు చేశామని అన్నారు. తాసిల్దార్ స్పందించి స్థానికంగా విచారణ చేపట్టారని నివేదికలను రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించారని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిజాలను గ్రహించి ఆమెకు నోటీసులు జారీ చేయడమే కాకుండా గ్రామంలో దండోరా వేయించా రని తెలిపారు. అది సహించలేని సత్యవతి తన భర్త పురుషోత్తమ రావు తన అనుచర వర్గం ఏసేపు పై తప్పుడు ఫిర్యాదు చేస్తూ స్థానిక అమాయక ప్రజలను రెచ్చగొడుతూ స్థానిక అధికారుల బదిలీలను ఆసరాగా చేసుకుని తప్పుడు ఫిర్యాదు చేయడం ఏ మేరకు సమంజసమని ఇలాంటి దచర్లకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. స్థానిక పోలీస్ అధికారులు పేదలకు తగు న్యాయం చేయాలని అన్నారు. కలెక్టర్ ఎస్పీ స్పందించి 120 మంది నిరుపేదలకు ఇంటి స్థలాల నిమిత్తం పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సామాజిక స్ఫూర్తితో పని చేస్తున్న సిపిఐ పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చాంద్ బాషా, రఘు, షేక్షా, తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయనిధికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - నంద్యాల : రావుస్ విద్యాసంస్థల అధినేత ఏఎంవి అప్పారావు, కళాశాల డైరెక్టర్ ఏ. మోని చంద్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కు అందజేశారు. మంత్రి రావుస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు, ఆయన కుమారుడు మోని చంద్రను ప్రత్యేకం గా అభినందించారు. కళాశాల చైర్మన్, డైరెక్టర్ అప్పారావు మాట్లాడుతూ రావుస్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని, గతంలో కూడా కరోనా టైంలో పేదవారికి సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

ఎస్సార్‌బీసీ కాలవ నుండి చెరువుకు నీటిని విడుదల చేసిన పాణ్యం ఎమ్మెల్యే

- రైతులను తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది...
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ

విశాలాంధ్ర గడివేముల : మండలంలోని మంచాలకట్ట గ్రామంలో శనివారం నాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంచాలకట్ట చెరువుకు ఎస్సార్ బీసీ నుండి ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్ చేసి చెరువులోకి నేటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు మోటర్లు చెడిపోయి రిపేర్ చేపియకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం వహించారని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల మురళీధర్ రెడ్డి తన సొంత నిధులు లక్ష రూపాయలతో రెండు మోటార్లను రిపేరు చేపించడంతో శనివారం నాడు ఎస్సార్ బీసీ నుండి మంచాలకట్ట చెరువుకు నీళ్లు విడుదల చేయడంతో మంచాలకట్ట, గని, తలముడిపి గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాల పొలాన్ని సాగు చేసుకోవచ్చని తెలిపారు. అదనంగా రెండు మోటార్లను బిగించి సోలార్ వారితో సబ్‌స్టేషన్ నిర్మిస్తే మంచాలకట్ట చెరువు నుంచి పంటలను రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. గండిపడిన అలుగునూర్ రిజర్వాయర్, వెలగమన్ డ్యాం పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. గడివేములలో బైపాస్ నిర్మాణానికి మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గండిపడిన అలుగనూర్ రిజర్వాయర్ పనులకు 34 కోట్ల రూపాయ లతో నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. హుసేనాపురం నుండి బ్రాహ్మణపల్లె వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని బ్రాహ్మణపల్లి నుండి గడివేముల వరకు రోడ్డు నిర్మాణం కొరకు ప్రతిపాదన పంపామన్నారు వరదల సమయంలో విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా ఆదుకొంటామన్నారు.

ఘనంగా హిందీ దివస్ ..

విశాలాంధ్ర-నంద్యాల .. సెప్టెంబర్ 14 హిందీ దినోత్సవం సందర్భంగా రాయల్ పబ్లిక్ స్కూల్లో హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఇసాక్ వలి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యాకూబ్, హిందీ ప్రచార సమితి అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ పీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సయ్యద్ ఇస్మాయిల్ పీర్ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వల్ల మనకు ఎన్నో రకాల జీవనోపాధి కలుగుతుందని, ఇతర భాషలు తెలియకపోయినా హిందీ భాష తెలిసిన పౌరుడు మన దేశంలో ఏ ప్రాంతమయినా వెళ్లి తిరిగి రాగలడని వివరించారు.పాఠశాల డైరెక్టర్ యాకూబ్ హిందీ జాతీయ భాష గొప్పతనం గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం హిందీ టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని హిందీ ఉపాధ్యా యుడు హుస్సేన్ భాష, చాందిని, రిజ్వాన, సుమతి పాల్గొన్నారు.

మెగా లోకాదాలతో 73 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర, బనగానపల్లె : సర్వోన్నత న్యాయస్థానాల ఆదేశం మేరకు శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో భాగంగా బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 73 కేసులు పరిష్కారం అయినట్లు ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ తెలిపారు. ఇండియన్ పీనల్ కేసులు 38 మరియు సమ్మరీ ట్రైన్ కేసులు 31కి గాను 7వేల రూపాయలు జరిమానా అలాగే చెక్‌బౌన్స్ కేసులు 3 కేసులో 5,34,000 పరిష్కారమైనట్టు తెలిపారు. అలాగే ఒక డివిసి కేసు గాను ఏడు లక్షలు భరణం చెల్లించేలా పరిష్కారం చేసుకున్నారు. జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ లోకాదాలత్ సద్వినియోగం చేసుకొని సత్వర కాలంలో న్యాయం పొందవచ్చునని పేర్కొన్నారు ఏపీపీ మాధవరావు, లోక్ అదాలత్ మెంబర్ ఎం రఘురాంరెడ్డి, సీనియర్ న్యాయవాదులు అబ్దుల్‌కైఫ్, టీఆర్ జగన్నాథరెడ్డి, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు పాటుపడదాం

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యానికి కాపాడుకోవచ్చని రాంకో సిమెంట్ పరిశ్రమ కలవటాల యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు అన్నారు. గనుల మంత్రిత్వ శాఖ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ శాఖల మార్గ దర్శకాల అనుగుణంగా శనివారం కలవటాల గ్రామ సమీపంలోని రాంకో పరిశ్రమ ప్రధాన ద్వారం వద్ద పరిశ్రమలోని ఆయా శాఖల అధికారులు ఉద్యోగులు కార్మికులతో స్వచ్ఛత హి సేవ 2024లో భాగంగా స్వచ్ఛతపై ఆయన ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. శానిటేషన్‌పై పరిశ్రమ పరిసర ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మహాత్మాగాంధీ ఆశయా లకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడుదామని అడ్మిన్ హెడ్ రామరాజు అన్నారు. మైన్స్ జిఎం అజ్మల్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ వెంకట్రామన్, ఏవిపి సూర్యకాంత్, సీనియర్ జిఎం రవికుమార్ పాల్గొన్నారు.

సైకిల్ గణేష్ విగ్రహం ఏర్పాటుతో మొక్కు తీరింది..

- వినాయక మండపాలను సందర్శించిన మంత్రి టి.జి భరత్
- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు.. నగరంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ సందర్శించారు. నరసింహా రెడ్డి వాటర్ ట్యాంకు వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. ఆ తర్వాత ఏ.క్యాంపు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మద్దూర్‌నగర్, శ్రీరాం నగర్ శివాలయం వద్ద, చిన్నమార్కెట్ సిద్దేశ్వర ఆలయం వద్ద, బండిమెట్ట సర్కిల్ వద్ద, బొంగుల బజార్, చిన్నరంగరాజు వీధిలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహాలను మంత్రి టి.జి భరత్ దర్శించుకున్నారు. అనంతరం పలు ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను దర్శించుకొని భక్తులకు అల్పాహారం వడ్డించారు. మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే సైకిల్ వినాయకుడి విగ్రహం ఏర్పాటుచేస్తామని స్థానిక నాయకులు మొక్కుకున్నారని, ఇందులో భాగంగా ఇప్పుడు సైకిల్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వినాయకుడిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ క్లబ్ తరుపున రూ.5 లక్షల విరాళం

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు... ఆపదలో ఉన్నప్పుడు చేయూతనిచ్చేందుకు ముందుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మంత్రి టి.జి భరత్ అన్నారు. శనివారం విజయవాడ వరద బాధితులను ఆదుకు నేందుకు సీ.ఎం.ఆర్.ఎఫ్‌కు మంత్రి టి.జి భరత్‌కు పలువురు విరాళాలు అందించారు. ది కర్నూల్ క్లబ్ తరుపున రూ.5 లక్షలు, ది కర్నూల్ యునైటెడ్ క్లబ్ తరుపున రూ. 2 లక్షలు, కర్నూలు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ 4వ వార్డు తరుపున వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్ బాబు, బూత్ ఇంచార్జీల ఆధ్వర్యంలో సేకరించిన రూ. 60 వేలు, 48వ వార్డులోని 3వ బూత్‌కు చెందిన కే.ఈ మధులతా గౌడ్ రూ.30 వేలు విరాళం ఇచ్చారు. దాతలు ఈ చెక్కులను మంత్రి టి.జి భరత్‌ను ఆయన కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను టి.జి భరత్ అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో చిన్నసహాయమైనా ఎంతో ఉపయోగపడుతుందని టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ క్లబ్ సెక్రటరీ బాలచంద్రా రెడ్డి, జాయింట్ సెక్రటరీ చంద్రమౌలీశ్వర రెడ్డి, ట్రెజరర్ కే.ఈ శివరామ్ గౌడ్, ఈ.సి మెంబర్ దుర్గా ప్రసాద్ రెడ్డి, సలీం బాషా, ప్రెసిడెంట్ భీమేశ్వర్ రెడ్డి, సెక్రటరీ బలరాం, ట్రెజరర్ సుధాకర్ బాబు, జనరల్ సెక్రటరీ రాముడు, యేసు రత్నం, భూపాల్ రెడ్డి, సుగుణాకర్ గుప్త, ఊట్ల రమేష్, మన్సూర్ ఆలీఖాన్, కార్తీక్, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

పైసా కొట్టు.... లెటర్ పట్టు !

- స్థానం పొందాలంటే... సిఫారసు తప్పనిసరి
- మంతనాలు చేస్తున్న నాయకులు
- ఇబ్బందులు పడుతున్న అధికారులు

కల్లూరు తహసీల్దార్ కార్యాలయం

విశాలాంధ్ర-కల్లూరు: ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు వారికి అనువైన స్థానాలు కావాలంటే పైసా కొట్టు సిఫారసు లెటర్ పట్టు అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఆయా ప్రాంతాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులకు సాధారణ బదిలీలు ప్రారంభం అయ్యాయి. అయితే రానురాను అధికారులపై రాజకీయ పెత్తనం ఎక్కువైంది. కొందరు అధికారులు పార్టీల రంగులు పూసుకొని కేవలం పార్టీ నేతలు చెప్పిన వారికి మాత్రమే పనులు చేయిస్తూ మరో వర్గం ప్రజలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు మండలంలో వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి కొమ్ముకాసి ప్రతిపక్ష పార్టీని పూర్తిగా విస్మరించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని కక్ష సాధింపులకు చేస్తున్నట్లు వినికిడి. ఈ మేరకు బలవంతంగా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులను వారు పని చేసే చోట కనీసం రెండు సంవత్సరాలు కూడా పూర్తికాకుండానే బదిలీ చేయించి వారికి అనువైన అధికారులను కేటాయించుకోవాలనే ఉద్దేశంతో చక్రం తిప్పుతున్నారు. ఇప్పటికే అనేకమంది పంచాయతీ సెక్రెటరీలకూ వీఆర్వోలకు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, పోలీసులు, ఎన్జీవోస్, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ తదితర రకాల ఉద్యోగులకు ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్లను తీసుకొస్తే వారికి స్థానాలు కల్పిస్తామని వారిపై అధికారులు ఆదేశాలు జారీచేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక సిఫారసు లెటర్లు పొందేందుకు ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు నేతలు కార్యకర్తలను గుంపులు గుంపులుగా అధికారులు రహస్యంగా కలుస్తూ సిఫారసు లెటర్ల కోసం కొంత అమౌంట్‌ని ఆశ చూపి వెళ్తున్నారు. ముందుగా తమకే మాటిచ్చినా.. పైసలు ఎక్కువ ఇచ్చిన వారికి సిఫారసులేటర్లు ఇప్పించారని అధికారుల తీరుపై నేతల తీరుపై అర్హులైన ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నేతలు ప్రజాప్రతినిధుల చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే స్థితిలో కిందిస్థాయి అధికారులతో నిత్యం మంతనాలు చేస్తూ కొంత మొత్తాన్ని ఇప్పించుకుని లెటర్లు స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా తెలియకుండా తెచ్చిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు నేతలు వర్గాలుగా ఏర్పడి తాము సిఫారసు చేసిన వారికి పోస్టింగ్ ఇవ్వాలని ఒకరికొకరు నేతల మధ్య అధికారుల మధ్య పోటీతత్వం ఏర్పడి సిఫారసు లెటర్ ల కోసం వచ్చిన అధికారులతో భారీగా వసూళ్లకు పాల్పడు తున్నట్లు తెలుస్తోంది. గతంలో నిక్కచ్చిగా ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసిన అధికారులకు వారి ఆరోగ్యరీత్యా, సీనియార్టీని బట్టి వారి జీవనం సాగించే ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఖాళీలను వారికి కేటాయించడం అనవాయితీగా ఉండేది. ఇందుకు విరుద్ధంగా ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికి సిఫారసు లెటర్లు ఇచ్చే పరిస్థితులు దాపురించాయని అర్హులైన అధికారులు కన్నీరు మున్నీరవుతున్నారు. తాము మండలంలో కనీసం రెండు సంవత్సరాలు కూడా బాధ్యతలు చేపట్టి పూర్తికాకముందే అధికార పార్టీ నేతల నుం ఒత్తిళ్లు భారీగా రావడంతో గత్యంతరం లేక మరో మార్గం లేక సిఫారసు లెటర్లు తెచ్చుకొని ఇతర ప్రాంతాలకు వెళ్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిక్కచ్చిగా పనిచేస్తున్న అధికారులకు సిఫారసు లెటర్‌తో సంబంధం లేకుండా వారికి రోస్టర్ పద్ధతిలో స్థానాలు కేటాయించాలని లేకపోతే పరిపాలన గాడితప్పి అంతా అవినీతిమయమై పోతుందని మేధావి వర్గం హెచ్చరిస్తున్నది.

దళిత మహిళపై పైశాచికంగా దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర ఎమ్మిగనూరు.. పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మ పైశాచిక దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. శనివారం సాయంకాలం ప్రభుత్వ హాస్పిటల్‌లో దాడి జరిగిన దళిత మహిళను గోవిందమ్మను పరామర్శించి ఆమెకు మనోధైర్యాన్ని నింపి సిపిఐ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా ఎస్పీ, కలెక్టర్ స్పందించి పైశాచిక దాడులకు పాల్పడిన వారిని, వారికి సహకరించిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి వాళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. నభ్య సమాజం తలతించుకునే పద్ధతిలో దళిత మహిళలపై దాడులకు పాల్పడుతుంటే ఆ గ్రామ ప్రజలు విడిపించలేకపోవడం చాలా దురదృష్టమని, భవిష్యత్తులో కుల దురంకార దాడులు గాని హత్యలు గాని జరుక్కుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందనీ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,మంత్రాలయం సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్,ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వీరేశ్, తిమ్మ గురుడు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు మాలిక్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు,రాజీవ్, సిపిఐ నాయకులు మల్లికార్జున్ గౌడ్, నరసింహులు, సుంకన్న, నాగరాజు,కాజా, బోయ బోయ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

నేడు కర్నూలులో గణనాథుల నిమజ్జనం..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచే కర్నూలులో వినాయక నిమజ్జనోత్సవం అత్యంత ప్రశాంతంగా వైభవోపేతంగా జరుగుతోంది. కొన్ని దశాబ్దాలుగా మతసామరస్యానికి ప్రతీకగా కర్నూలులో జరుగుతున్న వినాయక నిమజ్జనానికి ఓ ప్రత్యేకత కూడా ఉంది. తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత అంతస్థాయిలో వినాయక చవితి ఉత్సవాలు జరిగేది కర్నూలులోనే. వాస్తవంగా హైదరాబాద్ తర్వాత ముస్లిం జనాభా అత్యధికంగా ఉండేది కర్నూలు జిల్లాలోనే. కర్నూలు నగరంలో తొమ్మిది రోజులపాటు గణనాథులు పూజలందు కొని నేడు నిమజ్జనం అవుతున్నారు. అలాగే నగరంలోని అన్ని కాలనీలలో ప్రతిష్ఠించబడిన ఈ విగ్రహాలు ఈ మధ్యాహ్నం నుంచి ఒక్కొక్కటిగా బయలుదేరి ప్రధాన వీధుల గుండా కేసీ కెనాల్?కు చేరుకొని అక్కడ నిమజ్జనం అవుతాయి. ఇప్పటికే పెద్ద పెద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. తెల్లవారు జాము వరకు నిమజ్జనం జరగనుంది.నిమజ్జనం దగ్గర ఎలాంటి చిన్న సంఘటన జరిగినా కూడా ఎదుర్కొనేందుకు 150 మందికి పైగా గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉంచారు.2వేల మందికి పైగా పోలీసులు కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరమంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మళ్లించారు. నగర శివారులోనే కార్లు బస్సులు మళ్లిస్తున్నారు. మొట్టమొదట ప్రత్యేక పూజలు చేసి రాంబట్ల దేవాలయం దగ్గర ఉన్న వినాయక విగ్రహాన్ని తరలించడంతో శోభాయాత్ర మొదలవుతుంది.పిల్లలు వృద్ధులు, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా మొత్తం నగర జనాభా అంతా రోడ్లమీదకి వచ్చి వినాయక నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాలతో నగరపాలక కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ నగరం అంతటా తిరిగి ఏర్పాట్లు పరిశీలించి ప్రశాంత నిమజ్జనం కోసం ప్రయత్నిస్తున్నారు.ఎస్పీ బిందు మాధవ్ స్వయంగా బందోబస్తు ఏర్పాటు పర్యవేక్షిస్తున్నారు. నగర ప్రముఖులు ఎమ్మెల్యేలు అధికారులు నిమజ్జన ఉత్సవాలలో పాలుపంచుకుంటున్నారు. ల్లజిల్లా పోలీసు యంత్రాంగం, నగరపాలక సంస్థ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగము కర్నూల్ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు నగరవాసులను అప్రమత్తం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కేసీ కెనాల్‌లో భారీ విగ్రహాలు నిమజ్జనం చేయనున్నారు.

20,21,22 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర.మంత్రాలయం : సెప్టెంబర్ 20,21,22 తేదీల్లో విజయవాడలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షలు కె.శ్రీనివాసులులియువతకు పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక మంత్రాలయం జూనియర్ కళాశాల ఆవరణం నందు ఏఐవైఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం తాలూకా కార్యదర్శి ఎం.రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని పాలకులు నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారు విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్తూ ఉన్న ఉద్యోగాలనే ఊడకూడదు నిరుద్యోగ భారతంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి వైసిపి ప్రభుత్వాలు నిరుద్యోగులతో దోబూచులాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి మరియు వైసిపి వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని లెక్కలు చెప్పి ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ నిరుద్యోగుల ఓట్లను కొల్లగొడుతూ తీరా అధికారం చేపట్టిన తర్వాత వారి చెప్పిన లెక్కలను ఎవరు భర్తీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల పట్ల పాలకుల ద్వంద్వ వైఖరిని వెలుగెత్తి చూపుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతకు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఆ బాధ్యతను పాలకుల విస్మరిస్తున్నారు. పాలకుల విధానాలను ఎండకడుతూ యువతలో చైతన్యం కల్పించడం కోసం విజయవాడలో రాష్ట్రస్థాయి వర్క్ షాపు నిర్వహించనున్నామని, మండలం నుండి ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు జీవన్, రాజు, అరుణ చారి మరియు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు జీవన్, రాజు, అరుణ చారి పాల్గొన్నారు.

రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఈనెల 16న తేదీన మీలాడి నబీ పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం..." రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో , డివిజన్ స్థాయిలో, మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

కామ్రేడ్ పీవీఆర్ చౌదరి మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర బ్యూరో –కర్నూలు : సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి కామ్రేడ్ పీవీ ఆర్ చౌదరి అకస్మిక మరణం పట్ల చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు.కామ్రేడ్ చౌదరి ప్రకాశం జిల్లాలో యువజన, ప్రజానాట్యమండలి, రైతు సంఘాలలో చురుకయిన పాత్ర పోషించారని, తన తుది శ్వాస వదిలేవరకు సీపీఐలో నిబద్ధతతో పనిచేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. చౌదరి మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

లోక్ అదాలతో నగరపాలక సంస్థకు రూ 25 లక్షల ఆదాయం



విశాలాంధ్ర-కర్నూలు సిటీ: జాతీయ లోకదాలత్ నందు వేసిన ప్రిలిటిగేషన్ కేసుల ద్వారా 95 మంది బకాయిదారుల నుంచి రూ 25 లక్షల బకాయి రుసుము వసూలు అయినట్లు నగరపాలక సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. భవన అనుమతి ఫీజు బకాయిల వసూళ్ల కొరకు జాతీయ లోక్ అదాలత్ ద్వారా కర్నూలు నగర పాలక పరిధి లోని 674 మంది బకాయిదారులకు నోటీసులు ఇచ్చామన్నారు. తద్వారా జాతీయ లోకదాలత్ నందు వేసిన ప్రిలిటిగేషన్ కేసుల ద్వారా 95 మంది బకాయిదారుల నుంచి సుమారు 25 లక్షల బకాయి రుసుము వసూలు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రంగస్వామి, శశి లత, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ దామోదర్ ,సూపరింటెండెంట్ సుబ్బన్న, సీనియర్ అసిస్టెంట్ రాజ, ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, వార్డు ప్లానింగు కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎం.పి బస్తిపాటి నాగరాజు

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ .. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏ.పి.టి.ఎఫ్) 80వ వసంతాల ఓక్ జూబ్లీ వేడుకలకు కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎం.పి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్.డీ.ఏ కూటమి అధికారంలోకి రావడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించారన్నారు.. ఉపాధ్యాయుడిగానే తన జీవితాన్ని మొదలు పెట్టానని, టీచర్లు పడే కష్టాలు తనకు తెలుసన్నారు. కార్యక్రమంలో ఏ.పీ.టీ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌రాజ్, జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

రోడ్డు మరమ్మత్తు కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర, హెూళగుంద : హెూళగుంద వయా హెబ్బటం, ధనాపురం వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు భారీ వర్షానికి గుంతల మయంగా, బురద గుంటగా మారి అధ్వానంగా ఉంది రోడ్డు నిర్మాణానికి అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఎన్నోసార్లు మొరబెట్టుకున్న రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారు. దీంతో హెబ్బటం సాయి ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు రోడ్డు మొరమ్మత్తు కోసం నడుం బిగించారు ఆటోవాలాలు విరాళంతో రోడ్డు మరమ్మతు చేస్తున్నారు భారీ జెసిబి యంత్రం ద్వారా రోడ్డు గుంతలను గరుసు మట్టి వేసి చదును చేశారు రోడ్డు ఇరువైపులా అడ్డంగా పెరిగిన చెట్లను తొలగించి రోడ్డును బాగు చేశారు పలుగు పార పట్టుకుని శ్రమదానంలో పాల్గొన్నారు సాయి ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ వాహనాలు దెబ్బ తినడం వల్ల అందరి సహకారంతో రోడ్డు మరమ్మతు చేపట్టామని, ఉన్నతాధికారులు స్పందించి ధనాపురం రోడ్డు నిర్మాణానికి పూనుకోవాలని కోరారు

వైకాపా కార్యకర్తలు అధైర్య పడొద్దు..

ఎమ్మెల్యే బి విరూపాక్షి

విశాలాంధ్ర హెూళగుంద : హెూళగుంద తేరు బజారులో శనివారం వైకాపా మండల కన్వీనర్ ఎం షఫీ ఉల్లా అధ్యక్షతనలో మండల స్థాయి వైకాపా కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే బి విరుపాక్షి మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అందరికీ ఎంతో రుణపడి ఉన్నానని కార్యకర్తలకు చిన్న సమస్య వచ్చినా ఫోన్ చేస్తే చాలు అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, జగన్మోహన్ రెడ్డి వల్లే రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. విజయవాడ వరద సమయంలో బాబు చేసిందేమీ లేదని ఆరోపించారు హెూళగుందధనాపురం రోడ్డు మరమ్మతుకు నియోజక వర్గంలో త్రాగునీరు, రోడ్డు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని స్పష్టం చేశారు.

.. వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడతానని ఎమ్మెల్యే బి.విరూపాక్షి అన్నారు. వక్ఫ్ బోర్డు రద్దుచేసి ఆస్తులను కబ్జా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల మాషా అల్లా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చికెన్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకి వక్ఫ్ చట్టం రద్దు వల్ల ముస్లిం సోదరులు తీవ్రంగా నష్టపోతారని కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని విరమించుకునే వరకు తగ్గే ప్రసక్తి లేదని అన్నారు

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

విశాలాంధ్ర కౌతాళం: స్థానిక ప్రతిభ హై స్కూల్‌లో హిందీ భాష దినోత్సవం హిందీ ఉపాధ్యాయిని ముంతాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హిందీ కవుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సయ్యద్ దూద్ భాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భాషని నిర్లక్ష్యం చేయకుండా అందులో నైపుణ్యం సంపాదించి భవిష్యత్తులో ఏ ప్రాంతంలోనైనా జీవనోపాధికి దోహదపడుతుందని తెలిపారు. హిందీ ఉపాధ్యా యులకు విద్యార్థులు సన్మానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్ఞానేశ్వరి. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మనుద్దీన్, ఉపాధ్యాయులు జయలక్ష్మి, శిరీష, భీమేష్, ఖాజా పీర్, విరుపాక్షి, ఈరన్న, సునీల్ శీను పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

విశాలాంధ్ర- కల్లూరు: ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని భక్తిని చాటుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కల్లూరు అర్బన్ 36 వ వార్డ్ పెద్దపాడు, డ్రైవర్స్ కాలని లో వినాయకున్ని ప్రత్యేక పూజలతో దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక స్వామికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధతో విగ్రహాలు నెలకొల్పి నిత్యం పూజా కార్యక్రమంలో అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టి నిరుపేద ప్రజలకు అన్నం పెట్టడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాగమయూరి ఉగాది స్కీమ్ డ్రా ఫంక్షన్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర – కర్నూలు సిటీ :నగర శివారులోని రాగమయూరి రిసార్ట్స్‌లో శనివారం జరిగిన రాగమయూరి ఉగాది స్కీమ్ 2024 డ్రా ఫంక్షన్‌కి విశేష స్పందన లభించింది. కర్నూలు,ఇతర ప్రాం తాల నుండి దాదాపు 1500 రాగమయూరి కుటుంబ సభ్యులు అయిన కస్టమర్స్, ఏజెంట్స్, వెల్ విసేర్స్ పాల్గొన్నారు. ఈ డ్రా ఫంక్షన్కు ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.జె.ఆర్. గ్రూప్స్ ఛైర్మన్ కె.జె. రెడ్డి మాట్లాడుతూ ఈ ఉగాది స్కీమ్ 2024లో ఆస్తి కొన్న మొదటి 250 కస్టమర్స్ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డ్రా ద్వారా 50 లక్షల విలువైన 5 బహుమతులను గెలుచుకొన్న కస్టమర్స్ పేర్లను ఆయన ప్రకటించారు.మొదటి బహుమతి విజేత,టయోటా ఇన్నోవా కారు,రెండవ బహుమతి విజేత 3.5 సెంట్లు ప్లాటు,తృతీయ బహుమతి విజేత మారుతీ ఆల్టో కియో,4వ బహుమతి విజేతరాయల్ ఎన్ఫీల్డ్ బైక్,5వ బహుమతి విజేతలకు హెూండా బైక్ లను ప్రకటించారు. కె.జె. రెడ్డి కస్టమర్లను ఉద్దేశించి మాట్లాడుతూ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న మా ప్రస్తుత ప్రాజెక్ట్ లు మాయూరి అంకుర, కె.జె.ఆర్. సిటి, గేట్ వే, ఇకొ విలేజ్ రిస్టార్స్, మయూరి గ్రీన్ హిల్స్, ఫార్చున్ హెరామ్నా ఆస్తిని కొని త్వరలో జరిగే ఫెస్టివల్ స్కీమ్ 2024 డ్రా ఫంక్షన్లో కోటి రూపాయల విలువైన బహుమతులు గెలుచుకొని విజేతలుగా నిలవాలని కోరారు. బహుమతుల డిస్ట్రీబుష్యన్ అనంతరం కస్టమర్స్ ఆహ్లాదం కోసం కల్చర్ ప్రోగ్రామ్స్ డ్యాన్స్, మిమిక్రి మ్యాజిక్ షో ఏర్పాటు చేశారు.

రోటరీ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలు...

విశాలాంధ్ర, ఆదోని : విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదోని జోనల్ స్థాయి ఇండోర్, ఔట్ డోర్ ఆటల పోటీలను ఆది వారం మల్లికార్జున విద్యాలయ హై స్కూల్లో ఇండోర్ గేమ్‌లో నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్ రెడ్డి, డాక్టర్ సైఫుల్ల తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ 15వ తేదీ ఇండోర్ గేమ్స్ ను మల్లికార్జున విద్యాలయ హై స్కూల్ లో, ఈనెల 22 వ తేదీ అవుట్‌డోర్ గేమ్స్‌ను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తామన్నారు. ఆదోని జోనల్ స్థాయి పోటీల్లో 50 పాఠశాలల నుండి ఆరవ నుండి పదవ తరగతి చదివే 3000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. ఇండోర్ ఆటలు పోటీల్లో చెస్, రూబిక్ క్యూబ్, డ్రాయింగ్, ఎలిక్యూషన్, క్విజ్, అవుట్డోర్ ఆటల పోటీల్లో బాలుర కోసం ఫుట్బాల్, బాస్కెట్బాల్, త్రో బాల్, కబడ్డీ, డార్జ్ బాల్, లాంగ్ జంప్, షాట్ పుట్ ఉంటాయన్నారు.

ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలి ..

ఎస్టీయు నాయకులు

విశాలాంధ్ర, ఆదోని రూరల్: నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను సత్వరమే పరిష్కరించి విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ పూర్వపు ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, వెంకటేశ్వర్లు, నాగరాజు, సుంకన్నలుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్టీయూ ముఖ్య నాయకుల ప్రాంతీయ సమావేశం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు గోకారి అధ్యక్షతన జరిగినది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీవోల వలన ప్రభుత్వ విద్యారంగం,ముఖ్యంగా ప్రాథమిక విద్య నిర్వీర్యం అయ్యే పరిస్థితికి చేరుకుందన్నారు. ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలని, ఆంగ్ల మధ్యమంతో పాటు తెలుగును సమాంతర మాధ్యమంగా కొనసాగించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలన్నారు. సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ వాల్మీకి పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయుల విధుల పట్ల కొనియాడారు.

పాత్రికేయ మండపం వద్ద అన్నదానం..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: స్థానిక కలెక్టరేట్ మీడియా పాయింట్ వద్ద పాత్రికేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద శనివారం గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నిపుణులు శంకర్ శర్మ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా దేశానికే కర్నూలు నగరం మార్గదర్శనం కావాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యం, వాయు కాలుష్యం కలిగి దుష్ఫలితాలు ఏర్పడతాయని వివరించారు. అన్నదానం ఏర్పాటు చేయడం తన అదృష్టం అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 15, సెప్టెంబరు 2024

గడ్డం నారాయణరెడ్డిని ఏ అర్హతతో విమర్శించారు..

- వైకాపా నాయకులు

విశాలాంధ్ర నందవరం
ఎమ్మెల్యే బివి మోహన్ రెడ్డిని విమర్శించడానికి స్థాయి కావాలన్న మీరు గడ్డం నారాయణరెడ్డిని ఏ స్థాయితో విమర్శించారని మండల వైకాపా నాయకులు అన్నారు. శనివారం నందవరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ విమర్శించడానికి స్థాయి కావాలని, భారత రాజ్యాంగం ఎక్కడ రాయలేదని, అది టిడిపి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని మాత్రమే గడ్డం నారాయణ రెడ్డి వివరించారు తప్ప, ఎక్కడ అసత్యం మాట్లాడలేదన్నారు. ఆయన డిసి డైరెక్టర్గా ఉంటూ ఓ దళిత మహిళను సర్పంచిగా గెలిపించుకున్నరన్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది బీవి మోహన్ రెడ్డి అయిన దాని నిర్మాణాన్ని పూర్తి చేసింది మాత్రం కాంగ్రెస్ హయాంలో దివంగత సియం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అని అన్నారు. అలాగే రైతులకు సాగునీరు అందిస్తామని ఇంతవరకు ఎక్కడ సాగునీరు అందించలేదని, ఓపెన్ కాలువల ద్వారా నీటిని రైతులు మోటార్ల ద్వారా సాగునీటికి ఉపయోగించుకుంటున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంపై సీనియర్లు మాత్రమే విమర్శించాలని మీరు చెప్పడం విడ్డురంగా ఉందని, మీ పార్టీలో సీనియర్లు కాదని మీరు ఎలా ప్రెస్ మీట్లు ఇస్తున్నారని, మీరు సీనియర్లను పార్టీకి దూరం పెట్టారా అని ప్రశ్నించారు. 2021 పంచాయతీ ఎన్నికల్లో హాలహర్విలో టిడిపి ప్రతిపాదించిన అభ్యర్థిని పోటీగా నిలబెడితే, బివి జయ నాగేశ్వర రెడ్డి పై విమర్శలు చేసి, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బివిని పొగడడం సిగ్గుచేటుగా లేదా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నందవరం నాయకులు చుక్క మల్లేష్, లింగమూర్తి, బసవరాజు గౌడ్, మాచాపురం నాయకులు కోటేశ్వర రావు, రాజశేఖర్రెడ్డి, సుధాకర్రెడ్డి, సపోగుదానం, హాలహర్వి నాయకులు శ్రీనివాసులు, శాంతిరాజు, ఆనంద, ప్రకాశం, జయరాజు, తలారి తిక్కయ్య, దుబ్బా నల్లన్న, కె రంగన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళిత గోవిందమ్మకు పరామర్శ ..

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : ...కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని తల్లిపై దాడి. కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ.దళిత గోవిందమ్మను పరామర్శించిన మహేష్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా కరెంటు స్తంభాన్ని కట్టేసి చిత్రవధ చేశారని వారన్నారు. కుమారుడు కులాంతర వివాహం చేసుకున్న నేరానికి యువతీ తరపున వారు అమానుషంగా ప్రవర్తించారని వారన్నారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటన వారు తీవ్రంగా ఖండించారు. కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత ఈరన్న అదే గ్రామానికి చెందిన రజక యువతిని ప్రేమించి ఈ ఏడాది ఫిబ్రవరిలో కులాంతరవాహం చేసుకున్నారని వారన్నారు. అప్పటినుంచి యువకుడి కుటుంబం గ్రామంలో నివసించడం లేదని వారన్నారు. నాలుగు రోజుల క్రితం యువకుడి తల్లి సోదరుడు గ్రామానికి వచ్చారనే సమాచారం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు గురువారం రాత్రి యువకుడి తల్లి పై దాడి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ అని చూడకుండా కరెంట్ స్తంభానికి కట్టేసి చిత్రవధ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని. దాడికి ఉసిగొలిపిన పెత్తందారులను వెంటనే శిక్ష పడేలా చూడాలని తెలియజేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గోవిందమ్మకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పై ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్. దళిత నాయకులు రాజీవ్. కోసిగి వైఫ్ నాయకులు సంజీవ్ రాజు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని కలెక్టర్ సందర్శించాలి

- బాధితురాలు గోవిందమ్మను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బాధితురాలకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్, ఎస్పీ కల్లుకుంట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి కుల వివక్షత జరగకుండా చూడాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజ్ మాదిగ, నాయకులు ముక్కరన్న, అర్లప్ప లు డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్న కల్లుకుంట గ్రామానికి చెందిన మాదిగ గోవిందమ్మను జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజ్ మరియు జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము మాదిగ, మండల ఇంచార్జీ రవికుమార్ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా బీసీ కులాలు మాదిగ గోవిందమ్మను గ్రామంలో కరెంటు తీసి వేయించి, విద్యుత్ స్తంభానికి కట్టేసి విచక్షణా రహితంగా కొట్టడంతో పాటు ఒక వికలాంగుడితో తాళి కట్టించడానికి ప్రయత్నించడం అమానవీయ సంఘటన అని ఆటవిక చర్యగా తలపిస్తోందని విమర్శించారు. దళితులపై జరుగుతున్న అగ్రవర్ణాల దాష్టికాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, తహసీల్దార్ లు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి కుల వివక్షత, అంటరానితనం మరో మారు జరగకుండా ఎస్సీలకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంచోది బుజ్జప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, శాంతిరాజు, రోగెన్న, బాబు జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పృధ్వీరాజ్, కళ్యాణ్, పాగుంటి, ఆదాము, చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తి శే క్షావలి దర్గాలను దర్శించుకున్న ఎమ్మెల్యే విరాపాక్షి

విశాలాంధ్ర హెూళగుంద. మండలంలోని ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను శనివారం ఆలూరు ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి దర్శించుకుని ప్రత్యేక ఫాతిహాలు చదివించారు వైకాపా నాయకులు దర్గప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విరుపాక్షికి పూలమాలలు వేసి మేళ తాళాలతో పురవీధుల గుండా ఊరేగిస్తూ దర్గా వరకు తీసుకువచ్చారు దర్గాల్లో ఎమ్మెల్యే బి విరుపాక్షి ముస్లిం సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక ఫాతిహాలు చదివించారు. ముజావర్లు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలను అందించారు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా ఉండాలని వర్షాలు సక్రమంగా కురవాలంటూ పాడి పంటలు కళకళలాడాలంటూ మళ్ళీ వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావాలంటూ ప్రార్థించానని అన్నారు ఈనెల 29 నుండి వచ్చే నెల ఒకటి తేదీవరకు జరిగే స్వామివారి దర్గా ఉత్సవాల వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే వీరుపాక్షి విడుదల చేశారు. ఎమ్మెల్యేవెంట వైకాపా నాయకులు దర్గప్ప, ఎస్కే గిరి, భూసేని వెంకటేశ్వర్లు, కుందన గుర్తి నాగప్ప, లోకనాథ్, మహేష్ ఈరన్న, శంకర్, దాదావలి, షేక్షావలి, సర్దార్ పాల్గొన్నారు

దళిత మహిళ గోవిందమ్మపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి...



విశాలాంధ్ర-పత్తికొండ : దళిత మహిళ గోవిందమ్మపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. గురుదాస్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయినా దళిత మహిళలకు రక్షణ లేదని, దేశంలో, రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మ కుమారుడు ఈరన్న అదే గ్రామానికి చెందిన చాకలి నాగలక్ష్మి ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కారణంతో గోవిందమ్మను విద్యుత్ స్తంభానికి కట్టేసి విచక్షణా రహితంగా దాడి చేసి అవమానపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు రామాంజనేయులు, రంగన్న, రాజప్ప, పరశురాముడు, ఉచ్చన్న, నరసింహులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వెస్ట్ జోన్ ప్రీపరేడ్ ఎంపికలు..

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్.. ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు తెలిపారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ ఆదేశాలమేరకు వర్సిటీలో జరిగన ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు పరుగు పందం, కవాతు మరియు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనడానికి స్పెషల్ క్యాంపు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్లు మాత్రమే అర్హత సాధిస్తాయన్నారు. ఆ నియమాన్ని పూర్తిచేసిన రాయలసీమ విశ్వవిద్యాలయ యూనిట్ తోపాటు, నగరంలోని సెయింట్ జోసఫ్స్ కళాశాల, సెయింట్ జోసఫ్ మహిళా డిగ్రీ కళాశాల, ఆదోని ఆర్ట్సఅండ్ సైన్స్ కళాశాల, నంద్యాల శ్రీరామ కృష్ణ డిగ్రీ కళాశాలు పాల్గొన్నాయని వివరించారు. మొత్తం 50 మంది వాలంటీర్లు పాల్గొన్న ఈ ఎంపిక కార్యక్రమంలో ఇద్దరు వాలంటీర్లను తదుపరి స్థాయికి ఎంపికచేయనున్నారని తెలిపారు. ఎంపికైనవారి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఎంపికైనవారిని మహారాష్ట్రల్లో జరిగే ముందస్తు కవాతుకి పంపడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల భవనం

విశాలాంధ్ర-చాగలమర్రి మండలంలోని మద్దూరు గ్రామంలోని పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరు కుంది. గ్రామంలో దాదాపు 40 ఏళ్లుగా ఉంటున్న పశువైద్యశాల పెచ్చులూడి పడుతూ ప్రమాదకర స్థితిలో ఉంది.సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు.వర్షం పడినపుడల్లా వర్షపునీళ్లు కారుతూ వైద్యశాలలోని సామగ్రి మందులు అన్నీ తడిసిపోతు న్నాయి. గోడలు కూడా పూర్తిగా పగుళ్లిచ్చి పడిపోయే స్థితికి చేరాయి. విరిగిన తలుపులు, చెదలు పట్టిన కిటికీలతో అధ్వానంగా తయారై వైద్యశాల దర్శనమి స్తోంది. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది.

చౌడేశ్వరి అమ్మవారికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర బనగానపల్లె: నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు హైద్రాబాద్ నగరానికి చెందిన సాగి ఆంజనేయులు శర్మ, వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష ఆలయ కార్యనిర్వ హణాధికారిణి జి.కామేశ్వరమ్మ,మాజీ చైర్మన్ పివీకుమార్రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు సిబ్బందికి అందజేశారు.

వాటర్ ట్యాంకును తొలగించండి...

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని చిన్నహుల్తి గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణంలో శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్ ను తక్షణమే కూల్చివేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నహుల్తి గ్రామం ఎంపీపీ పాఠశాల ఆవరణలో వాటర్ ట్యాంక్ శిథిలా వస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, వాటర్ ట్యాంక్ కింద భాగంలో మరుగుదొడ్లు ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంకును తొలగించాలని డిమాండ్ చేశారు.

రాజీమార్గమే రాజ మార్గం...

జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి

విశాలాంధ్ర-పత్తికొండ : రాజీ మార్గమే రాజ మార్గమని జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్. భారతి పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్. భారతి ఇరు వర్గాల కక్షిదారులను విచారించి 84 కేసులను పరిష్కరించారు. క్రిమినల్ కేసులు 54, సివిల్ కేసులు 14, ఈపీ కేసులు 11, గృహ హింస కేసులు 3, భరణం కేసులు 2 ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామన్నారు. పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించడమే లోక్ అదాలత్ ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేశ్, లోక్ అదాలత్ న్యాయవాదులు నాగభూషణం రెడ్డి, రమేష్ బాబు, న్యాయవాదులు ఎల్లారెడ్డి, సురేష్ కుమార్, సత్యనారాయణ, హుల్తెన్న, ఈరన్న, మల్లికార్జున,సురేంద్ర కుమార్, కృష్ణయ్య, బాలభాష, నారాయణ స్వామి, ప్రసాద్ బాబు, మధుబాబు, దామోదర ఆచారి, సూరజ్ నబి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్, భాస్కర్, అరుణ్, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

లోకాదళత్‌లో 44 కేసులు రాజీ

విశాలాంధ్ర-కల్లూరు: స్టేషన్ పరిధిలోని లోకాదళత్ కింద 44 కేసులు రాజీ చేసినట్లు ఎస్సై ధనుంజయ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో ని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన లోకాదళత్ కార్యక్రమంలో పలు కక్ష దారులకు అవగాహన కల్పించి వారు ఇరువురి సమతితో 44 కేసులను రాజు చేసి జిల్లా అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర, నందవరం సోమవారం సెంట్రింగ్ పని నిమిత్తం మంత్రాలయంకి వెళ్ళిన సక్కర రవి ప్రమాదవశత్తు మూడవ అంతస్తు నుండి కిందకు పడి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు సెంట్రింగ్ యూనియన్ సభ్యులు తమ వంతుగా కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని పెద్ద మనసుతో ఆలోచన చేసి ఆ కుటుంబానికి రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందించారు. మృతుడి రవి భార్య అయినా రత్నమ్మకు ఇవ్వడం జరిగింది. ఇంకా కుటుంబానికి ఏమైనా సహాయం అందించడానికి తమ వంతు సహాయంగా ముందుంటామని తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవా ను విజయవంతం చేయండి ..

ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా తెలిపారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రాధిక పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : స్థానిక కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో శనివారం ప్రేసర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించా లన్నారు. కళాశాల డైరెక్టర్ భూమా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న, విద్యాసంస్థల డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో ఉపాధి గ్రామ సభ

విశాలాంధ్ర బనగానపల్లె: మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గల సర్పంచ్ కార్యాలయంలో మిట్టపల్లె కాపుర పల్లె గ్రామానికి సంబంధించిన 2023-24 సంవత్సరము ఉపాధి హామీ పథకం గ్రామసభ ఏపీవో హరికృష్ణ, గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు సిఓ పెద్ద ఓబుమ్మ, సీవో శివ శివరామిరెడ్డి, డిఆర్పి నరేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ హైమావతి, గ్రామ ప్రజలు, యన్నం సుబ్బారెడ్డి, కుందం వెంకట సుబ్బారెడ్డి, జి హరికృష్ణ రెడ్డి, కుళాయి రెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర డోన్ రూరల్: న్యాయ వాదిగా, ఆర్ ఎం పి డాక్టరు గా, వార పత్రిక అధినేత గా విస్తృత స్థాయిలో సేవలందించిన పులి దామోదర్ సేవలను గుర్తించి సోమల రాజు ఫౌండేషన్ సంస్థ బెంగళూరు వారు వారి యొక్క ఆర్గనైజేషన్ 12వ అనివర్సరీ సెలబ్రేషన్ సందర్భంగా ఆ సంస్థ వారు భారత్ సేవ రత్న అవార్డు శనివారం నాడు బెంగళూరు డా. బి .ఆర్ అంబేద్కర్ సేవా భవాన్ బెంగళూరు లోని జక్కుర్ నందు ఇవ్వడం జరిగిందని పులి దామోదర్ తెలిపారు .

చేతివృత్తులకు కరువైన చేయూత

విశాలాంధ్ర -చాగలమర్రి .. మండలంలోని చేతి వృత్తుల వారికి చేయూత కరువైందని వారు వాపోతున్నారు. గత కొన్ని ఏళ్లుగాచేతి వృత్తి పనులు చేసుకుంటున్నా ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వకైడా సాయం అందడంలేదని, కనీసం ఈప్రభుత్వమైనా తమకు ఆదరణ కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. అప్పు చేసి మెటీరియల్ తెచ్చుకొని గంపలు, బుట్టలు అల్లుకొని గతకొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నప్పటికీ ఎటువంటి సహయం అందలేదనివారు వాపోతున్నారు. చాగలమర్రిలోని విద్యుత్ ఉపకేంద్రం సమీపలంలోని కాలనీలో సుబ్బరాయుడు, వెంకట సుబ్బమ్మలు గత కొన్నేళ్లుగా టమోటబుట్టలు, గంపలు, జోల్లగంపలు అల్లుకొని జీవినం సాగిస్తున్నారు.తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదన్నారు. చేతి వృత్తుల వారికి కూడా చేయూత కరువైందని అంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చాలా మందిని అదుకుంటున్నారని అదే కోణంలో తమకు కూడా ఆర్థికసహాయం అందిస్తే తమ జీవనోపాధి మెరుగు పరుచుకుంటామంటున్నారు. మండల వ్యాప్తంగా చేతి వృత్తుల వారు సుమారు 100 కుటుంబాల వరకు ఉన్నాయి.

జాతీయ లోక్ అదాలత్‌లో 84 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 84 కేసులు పరిష్కారమయ్యాయి. ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్.వి.వి.ఎన్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఈ కేసులను పరిష్కరించారు. న్యాయమూర్తి మురళీకృష్ణ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో రెండు బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆళ్లగడ్డ సీనియర్ మరియు జూనియర్ కోర్టులకు సంబంధించి సీనియర్ సివిల్ జడ్జి ఎస్. శైలజ ఆధ్వర్యంలో ఒక బెంచ్ ని ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 84 కేసులలో సివిల్ కేసులు ఆరు, ఐపిసి కేసులు 50, మోటర్ యాక్సిడెంట్ కేసులు 13, ఈపి కేసులు 13, పిఎల్సి కేసులు 2 పరిష్కారం అయ్యాయన్నారు. 1,54,98,873 అవార్డులను ప్రకటించామన్నారు.

ప్రబలుతున్న విషజ్వరాలు

విశాలాంధ్ర-చాగలమర్రి .. మండలంలోని కేపీ తండా, తోడేండ్ల పల్లె, మల్లెవేముల గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలాయి. ఆయా గ్రామాల ప్రజలు జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య లోపం, దోమలు అధికమవ్వడం వల్ల రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వైద్య పరీక్షలు, చికిత్సలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బనగానపల్లె మెగా జాబ్ మేళా వాయిదా

విశాలాంధ్ర బనగానపల్లె: నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దిశగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి చొరవతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18 న బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరగనున్న మెగా జాబ్ మేళా అనివార్య కారణాలవల్ల తాత్కాలికంగా వాయిదా పడినట్లు టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జాబ్ మేళా కొత్త తేదీ త్వరలో ప్రకటించబడుతుందని జాబ్ మేళాకు రిజిస్ట్రేషన్ అభ్యర్థులు మార్పును గమనించాలని కోరారు.

వాల్మీకి టౌన్ యూత్ వింగ్ ప్రెసిడెంట్‌గా రాజశేఖర్ ఎంపిక

విశాలాంధ్ర. నందికొట్కూరు ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆదేశాల మేరకు, జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వాల్మీకి బోయ సంఘం నందికొట్కూర్ టౌన్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ గా నల్లబోతుల రాజశేఖర్ ను ఎంపిక చేసినట్లు శనివారం విలేకరు లకు తెలియజేశారు. నందికొట్కూరు యూత్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేసిన వాల్మీకి సంఘం నేతలందరికీ,జక్కుల శ్రీనివాస్‌రావుకి, డాక్టర్ విక్రమ్ నాయుడుకి, క్రాంతి నాయుడు బోయకి, నంద్యాల జిల్లా కార్యదర్శి రామకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ శేఖర్ మాట్లాడుతూ వాల్మీకి జాతి బిడ్డగా, వాల్మీకి జాతి అభ్యుదయానికి పాటుపడతానని, వాల్మీకి జాతిని ఎస్టి జాబితాలో చేర్చుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాడుతానన్నారు. వాల్మీకులలో ఐక్యత కోసం, నందికొట్కూరు నియోజవర్గంలో చైతన్యం కోసం పని చేస్తానన్నారు.

టిడిపి నాయకుడికి మాతృవియోగం

విశాలాంధ్ర, మిడుతూరు- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంగళ్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. శనివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వెంగళ్‌రెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ మృతి చెందారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో పాటు మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, భూపాల్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంగళ్ రెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రెండు మోటార్ సైకిళ్ళు ఢీ

ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల మేరకు శనివారం అప్పనపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున, నాగేశ్వరమ్మ లు మోటార్ సైకిల్ పై శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి గుడికి వస్తుండగా టి కొట్టాల గ్రామానికి చెందిన శ్రీనివాసులు గుడిలో పూజలు చేసుకుని మోటార్ సైకిల్ పై ఇంటికి తిరిగి వెళుతుండగా యంగన్న మామిడి చెట్టు సమీపంలోరెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి అన్నారు. వీరిని చికిత్స నిమిత్తం 108వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

వర్షాభావంతో ఎండిపోయిన మినుము

నష్టాలతో రైతన్నలు

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో అక్కడక్కడ రైతులు సాగు చేసిన మినుము పంట పూర్తిగా ఎండిపోయింది. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన మోస్తారు వర్షాలతో రైతన్నలు మినుము పంటను సాగు చేశారు. పంట సాగుచేసిన తరువాత వరుణుడు ముఖం చాటేయడంతో పూర్తిగా పంట ఎండిపోయింది. చేసిన కష్టం నేలపాలు కావడంతో పాటు అన్నదాతలు నష్టాలను మూటకట్టుకున్నాడు. పంట కోసం సాగుచేసిన అప్పులు మిగిలాయి. మండలంలోని చింతలాయపల్లి,పెట్నికోట, అబ్దుల్లాపురం తదితర గ్రామాల పరిధిలో అక్కడక్కడ రైతన్నలు వర్షాధారంగా మినుము పంటను సాగు చేశారు.ఎకరాకు రు15 -20 వేల రూపాయల వరకు ఖర్చు చేసి సాగు చేసిన పంట ఎండిపోవడంతో రైతన్నలు నష్టాలను మూట కట్టుకున్నాడు. వర్ష భావంతో సాగు చేసిన పంటలు దెబ్బ తినడంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. కరువు మేఘం మండలాన్ని కప్పేయడంతో కంది, మొక్కజొన్న, వరి తదితర పంటలు కూడా వాడు దశకు చేరుకుంటున్నాయి.